# లోకమునందు మరియు దేవుని రాజ్యమునందు వున్నప్రతి వాని కొరకైన దేవుని తీర్పు

## God's Judgment of Each Person in the World and in His Kingdom

### ఉపోద్ఘాతము

*దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవపునరుత్థానమునకును కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు. యోహాను 5:28,29*

సమస్త మానవాళి తీర్పును తప్పక ఎదుర్కొనవలెను. లోక పరిధిలో వున్న పాపులు నరకాగ్ని అను తమ తీర్పును వినుటకు అక్కడ ఉందురు. క్రీస్తునందున్న వారందరు అక్కడ వుందురు కాని అట్టి పిలుపును వినుటకు కాదు. విశ్వాసులు దేవుని నిత్య రాజ్యములోనికి దేవుని పిల్లలందరితో కలసి ఆహ్వానమును విందురు. ఆ దినమునందు విచారపడు గుంపు క్రీస్తునందున్న అవిశ్వాసులైయున్నారు. తప్ప కుండా వారు తమ కొరకైన "అక్రమము చేయువారలారా, నాయొద్ద నుండి పారిపొండి" (మత్తయి 7:23) అను వాక్యమును వింటుండగా యేడ్చుచునుండు మరియు పండ్లుకొరుకుచు నుండు వారైయుందురు.

కృపను చూపిన వారికి కృప అందుబాటులో వుండును, అయితే యేసు "ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును" (రోమా 2:6). కొంత మంది ప్రజలు ఎందుకు వచ్చును, అప్పుడు ఏమి జరుగును అను దానికంటే ఎప్పుడు తీర్పుదినము వచ్చును? అది ఏ రీతిగా వచ్చును? అప్పుడు ఏమి జరుగును? అను వాటిపై అత్యంత ఆశక్తిని కనపరచుచున్నట్లు అగుపడుదురు. అపొస్తలుడైన పేతురు యేసు యొక్క రెండవ రాకడను కాలము అంతముతో ముడిపెట్టెను (2 పేతురు 3:10). కాలమును గూర్చిన ఊహాగానములు అవివేకమైయున్నవి, ఎందుచేతననగా అది ఎవ్వరికి తెలియదు. తండ్రియైన దేవునికి తప్ప.

*అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను పరలోక మందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు. మత్తయి 24:36*

ఊహాగానములపై శ్రద్ధ వహించువారి కొరకు, యేసు అంజూరపు చెట్టు ఉపమానమును తెలియజేసెను.

*అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపు కొమ్మ లేతదై చిగురించు నప్పుడు వసంతకాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి. మత్తయి 24:32,33.*

అంజూరపు చెట్టు లేతదైయుండి అది చిగురించునప్పుడు ఇశ్రాయేలు దేశము నందు వేసవి కాలము దగ్గరగానున్నదని తెలియును. ఎందుకనిన మీరు దానియొక్క ఆకులు చూతురు. మీకు కంటికి కనబడెడు ఋజువును కలిగియున్నారు, అదే రీతిగా, యేసు మేఘములలో వచ్చుట మనము చూచినప్పుడు తీర్పు దినము సమీపముగా నున్నదని మనకు తెలియును.

*అప్పుడు మనుష్య కుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను మహామహిమతోను ఆకాశ మేఘరూఢుడై వచ్చుట చూచి, భూమి మీదనున్న సకల గోత్రముల వారు రొమ్ము కొట్టుకొందురు. మత్తయి 24:30*

భూమి మీద నున్న సకల జాతి ప్రజలు దుఃఖింతురు, అయితే క్రీస్తునందున్న విశ్వాసులు ఆనందింతురు. అంతము వచ్చెననుటకు, ''మేఘములలో యేసు'' కంటికి కనబడు ఋజువైయున్నాడు. నాల్గవ భాగము నందలి పాఠములు కూడా యేసు ఉపమానములపై ఆధారపడుట కొనసాగును. జ్ఞప్తించు కొనుము, ఈ పాఠము ఉపమానములపై వ్యాఖ్యానములు కావు. అయితే, ఉపమానములయందు యేసుచే యేర్పాటు చేయబడిన నియమములను ఉపయోగించుటకు మనము ప్రయత్నింతుము. ఈ పాఠములు తీర్పు దినము నందలి సంఘటనలు ఇప్పుడు క్రైస్తవుల యొక్క జీవితములను ఎట్లు ప్రభావితముచేయునో గట్టిగా తెలియజేయును. ఉదాహరణకు, తీర్పు దేవునికి చెందుననునది వాస్తవమైయున్నది, మానవునికి కాదు, ఇది క్రైస్తవులకు కొంత స్వేచ్ఛను ఇస్తుంది. మనము మన శక్తిని తప్పుచేయుచున్నవారిని తీర్పు తీర్చుటకు మరియు శిక్షించుటకు ఉపయోగించవలసిన అవసరత లేదు. తీర్పు నందలి సంఘటనలు మరొక రీతిగా మన ప్రస్తుత జీవితమును ప్రభావితము చేయునది ఏమనగా తీర్పు గృహ నిర్వాహకత్వముతో కూడియుండును. తీర్పు "యేమై యున్నది మరియు ఎందుకు" అని యెరిగిన క్రైస్తవుడు అది "ఎప్పుడో" అతిగా పట్టించు కొనడు.

ఈ భాగమునందలి మొదటి పాఠము మనము తీర్పుదినమునందు ఒంటరిగా నిలచుందుమని చూపించును. దేవుడు ఎలావుండమని సంఘమును కోరుచున్నాడో దానిని గూర్చి ఇతరులపైన ఆధారపడుటను మానుటకు మనలను ప్రోత్సహించును. మనలో ప్రతిఒక్కరు ఆ గృహ నిర్వాహకత్వమును కలిగియున్నాము. చివరగా, మెలకువగా నుండుడి, ఎందుచేతననగా మనము జీవించిన దినములయందు చేసిన క్రియలు ఆ దినమునందు చర్చించబడు అంశములైయున్నవి. నాల్గవ భాగమునందలి ముఖ్యమైన ఆలోచన - మెలకువగా నుండుడి!